కలకలం రేపిన శిశువు విక్రయ వ్యవహారం

- రూ.7.5 లక్షలకు బేరం
- బిడ్డ తండ్రితోపాటు తొమ్మిది మంది అరెస్టు
- మరికొందరు నిందితుల కోసం పోలీసులు గాలింపు

7

మాతా శిశు మరణాల నియంత్రణకు చర్యలు

- సెకండరీ హెల్త్ జాయింట్ కమిషనర్ రమేశ్ కిశోర్
- వంద పడకల ఆస్పత్రి నిర్మాణం వేగవంతం చేయాలి
- విధులకు గైర్హాజరయ్యే వైద్యులు అవసరం లేదు..


మృతురాలు కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులతో మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్ రమేశ్ కిశోర్

చింతపల్లి, ఆగస్టు 12: గిరిజన ప్రాంతంలో మాతా శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అమరావతి సెకండరీ హెల్త్ జాయింట్ కమిషనర్ డాక్టర్ రమేశ్ కిశోర్ అన్నారు. శని వారం 'సకాలంలో వైద్యం అందక తల్లి, బిడ్డ మృతి' శీర్షికన ప్రచురితమైన వార్తకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్, ఆరోగ్య శాఖ కార్యదర్శి కృష్ణబాబు, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ సిరి స్పందించారు. తల్లి, బిడ్డ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని జాయింట్ కమి షనర్‌ని ఆదేశించారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఆయన ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. మరణించిన తల్లి పరిమళ కుటుంబ సభ్యులు, వైద్యులను విచారిం చారు. ఆమెకు నర్సీపట్నం, చింతపల్లి ఏరియా ఆస్పత్రుల్లో అందించిన చికిత్స రికార్డులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా జాయింట్ కమిషనర్ మాట్లాడుతూ తల్లి,బిడ్డ మృతి వంటి సంఘటనలు పునరావృతంగా కాకుండా వైద్యులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామన్నారు. మాత, శిశు మరణా లను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. గర్భిణి ఆస్పత్రికి వచ్చిన సమయంలో ఎనస్థీషియా అందుబాటులో లేరన్నారు. చింతపల్లి ఏరియా ఆస్పత్రిలో ఇద్దరు ఎనస్థీషి యాలు ఉన్నప్పటికీ ఒకరు రాజీనామా చేయగా.. మరొకరు దీర్ఘకాలిక సెలవులో ఉన్నారన్నారు. అనధికారిక సెలవులో ఉన్న వ్యక్తిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏరియా ఆస్పత్రిలో ఖాళీయైన ఎనస్థీషియా పోస్టును సా ధ్యమైనంత వేగంగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. చింతపల్లిలో నిర్మాణంలోనున్న వంద పడకల ఆస్పత్రి పనులు వేగవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళతామన్నారు. నిర్మాణాలకు అవ సరమైన నిధులు వెంటనే విడుదల చేసేందుకు చర్యలు తీ సుకుంటామన్నారు.


ఏరియా ఆస్పత్రికి ఫీడర్ అంబులెన్స్‌లో వచ్చిన గర్భిణితో మాట్లాడుతున్న రమేశ్ కిశోర్

ఏరియా ఆస్పత్రుల్లో వైద్యులు విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కమిషనర్ రమేశ్ కిశోర్ హెచ్చరించారు. చింతపల్లి ఏరియా ఆస్పత్రి లో కొంతమంది వైద్యులు గైర్హాజరవుతున్నట్టు సమాచారం ఉందన్నారు. వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. మూడు రోజులు విధులకు ఆలస్యంగా వస్తే ఒక సీఎల్ న మోదు చేస్తామన్నారు. ఎఫ్‌ఆర్‌ఎస్ ఆధారంగా వైద్యులకు జీతాలు మంజూరు చేస్తామన్నారు. విధులకు గైర్హాజరయ్యే వైద్యులు అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రి సమస్యలను జాయింట్ కమిషనర్‌కు టీడీపీ మండ లాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు పెదిరెడ్ల బేతాళుడు, నాగ భూషణం, కేశ్వరరావు వివరిం చారు. ఈ కార్యక్రమంలో పాడేరు డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కె. కృష్ణారావు, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చం ద్రశేఖరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి దూరం

- టీడీపీ అధిష్ఠానం నిర్ణయం
- నామినేషన్ల దాఖలుకు నేటితో ముగియనున్న గడువు

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ (స్థానిక సంస్థల కోటా) ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని 'కూటమి' నిర్ణయించినట్టు తెలి సింది. విజయం సాధించేందుకు అవసరమైన బలం లే నందున పోటీ చేయకపోవడమే మంచిదని మెజారిటీ నే తలు అభిప్రాయపడినట్టు చెబుతున్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి అధిష్ఠానం కూడా సూచనప్రాయంగా సంకేతాలు పంపింది. కాగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా లో మొత్తం 838 మంది ఓటర్లు (జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, జీవీఎంసీ కార్పొరేటర్లు, నర్సీపట్నం, ఎలమంచిలి కౌన్సిలర్లు) ఉన్నారు. ఎన్నికల్లో గెలుపొందాలంటే 420 ఓట్లు రావాలి. కూటమికి రమారమి 300 ఓట్లు ఉన్నాయి. మిగిలిన 120 ఓట్లు సమీకరించుకునే స్థాయి అధికార పక్షానికి ఉంది. అయినా పోటీపై అధిష్ఠానం ఆలోచనలో పడినట్టు తెలిసింది. ఒక ఎమ్మెల్సీ సీటు కోల్పోయినంత మాత్రాన వచ్చే నష్టమేమీ ఉండదని నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇదిలావుండగా నామినే షన్ల దాఖలుకు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల వరకూ గడువు ఉంది. ఈలోగా ఏమైనా నిర్ణ యం మారితే తప్ప పోటీకి దూరంగా ఉండడం దాదాపు ఖాయమని తెలిసింది. దీనిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ప ల్లా శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా సోమవారం రాత్రి వరకు ఉన్న సమాచారం అయితే ఇదేనని, ఒకవేళ మం గళవారం ఉదయం ఏమైనా అధినేత నిర్ణయం తీసుకుం టే దానికి అనుగుణంగా ముందుకువెళతామన్నారు.

ఏయూ జోరు

ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో మెరుగుపడిన ర్యాంకు

ఓవరాల్ కేటగిరీలో 41వ స్థానానికి ఎగబాకిన వర్సిటీ

యూనివర్సిటీల కేటగిరీలో 25వ స్థానం

తొలిసారి ప్రకటించిన స్టేట్ యూనివర్సిటీస్ కేటగిరీలో ఏడో స్థానం

మేనేజ్‌మెంట్ స్టడీస్ కేటగిరీలో ఐఐఎంకు 26వ స్థానం 8


పర్యాటకులకు అందుబాటులోకి రాని అరకులోయలోని డ్రైవ్ ఇన్ రెస్టారెంట్

పడకేసిన పర్యాటక ప్రాజెక్టులు

టీడీపీ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులపై వైసీపీ సర్కార్ నిర్లక్ష్యం

- మూతపడిన డ్రైవ్ ఇన్ రెస్టారెంట్, ధింసా కళావేదికలు
- నిలిచిన ఈట్‌స్ట్రీట్, ట్రైబల్‌హట్ పనులు
- ఉపాధి కోల్పోయిన గిరిజన యువతీ,యువకులు


కొత్తవలసలో అరకొర నిర్మాణాలతో నిలిచిన ఈట్‌స్ట్రీట్, ట్రైబల్ హట్ ప్రాజెక్టు

అరకులోయ, ఆగస్టు 12: వైసీపీ ప్రభుత్వ హయాంలో టూరిజం పూర్తిగా పడకేసింది. తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను కొనసాగించకుండా నిర్లక్ష్యం చేసింది. ఫలితంగా గిరిజన యువత ఉపాధి కోల్పోయింది. కనీసం ఏ స్థాయిలో నిలిచిపోయాయో తెలియడం లేదు. ఎంత మేరకు నిధులు ఖర్చు చేశారో అన్న సమాచారం లేదు.

అరకులోయలో హరితావేలి రిసార్టులో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో డ్రైవ్ ఇన్ రెస్టారెంట్, ధింసా కళావేదికలను నిర్మించింది. వీటిని అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ పాలకులు ప్రారంభించారు. ప్రారం భించిన వేళా విశేషమో.. తెలియదు గాని నేటికీ డ్రైవ్ ఇన్ రెస్టారెంట్ మూతబడే ఉంది. ప్రతి రోజూ రైలు కం రోడ్ సర్వీస్‌కు వచ్చే పర్యాటకులు మధ్యాహ్న భోజన విరామం సమయంలో కళావేదికపై ధింసా నృత్యాన్ని వేయించేవారు. దీంతో ధింసా కళాకారులకు ఉపాధి లభించేది. ప్రస్తుతం ఏపీటీడీసీ రైల్ కమ్ టూరిజం సర్వీసును నిర్వహించకపోవ డంతో ధింసా కళాకారులకు పనిలేకుండా పోయింది. దీంతో కళావేదిక నిర్వహణ లేక తుప్పలతో నిండిపోయి ఆనవాళ్లు లేకుండా పోయింది. అదేవిధంగా రూ.రెండున్నర కోట్ల వ్యయంతో నిర్మించిన డ్రైవ్ ఇన్ రెస్టారెంట్ దుకాణ సము దాయాలు గత ఐదేళ్ల నుంచి అందుబాటులోకి రాలేదు. వాటిని అందుబాటులోకి తేవాలన్న ప్రయత్నాలను కూడా పర్యాటక శాఖ అధికారులు చేయలేదని పలువురు విమర్శిస్తున్నారు.

ఇదిలావుండగా అరకులోయ పట్టణానికి రెండు కిలోమీ టర్ల దూరంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొత్తవ లస హెచ్‌ఎన్‌టీసీ ఫాంకు చెందిన 18 ఎకరాల స్థలంలో రూ.7కోట్లతో ఈట్‌స్ట్రీట్, ట్రైబల్‌హట్ అనే రెండు ప్రాజెక్టు లను గత తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసింది. అనంతరం టీడీపీ ప్రభుత్వ ... మిగతా 8వ పేజీలో

బారులు తీరిన నిరుద్యోగులు


డీఎస్సీ ఉచిత కోచింగ్ దరఖాస్తుల కోసం బారులు తీరిన నిరుద్యోగులు

ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించే డీఎస్సీ ఉచిత కోచింగ్‌ను పొందేందుకు నిరుద్యోగులు విశేష ఆసక్తి చూపారు. సోమవారం నుంచి ఐటీడీఏ కార్యాలయంలో కోచింగ్ దరఖాస్తులు పంపిణీ ప్రారంభించడంతో అధిక సంఖ్యలో నిరుద్యోగులు క్యూ కట్టారు. తొలిరోజే 410 మంది అభ్యర్థులు దరఖాస్తులను పొందారు. అలాగే అభ్యర్థులు పూరించిన దరఖాస్తులను ఈనెల 17న తిరిగి ఐటీడీఏ కార్యాలయంలో సమర్పించాలని ఐటీడీఏ పీవో అభిషేక్ పేర్కొన్నారు.

-ఆంధ్రజ్యోతి/పాడేరు


పాడేరులో సోమవారం ఉదయం కురిసిన పొగమంచు

పొగమంచు కురిసెన్..

ఏజెన్సీ ప్రాంతంలో సోమవారం భిన్నమైన నెలకొంది. తెల్లవారు జాము నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు జిల్లా కేంద్రం పాడేరు, పరిసరాల్లో దట్టంగా పొగమంచు కమ్ముకుంది. ఆ తర్వాత నుంచి సాధారణ వాతావరణం ఏర్పడి ఎండ కాసింది. అయితే కేవలం శీతాకాలంలో మాత్రమే ఉదయం వేళల్లో కురిసే పొగమంచు వర్షాకాలంలో కురవడం విశేషం.

-ఆంధ్రజ్యోతి/పాడేరు


అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న జేసీ అభిషేక్‌గౌడ్, పక్కన డీఆర్‌వో పద్మావతి

రంపచోడవరం, చింతూరు డివిజన్లలోనే రెవెన్యూ సదస్సులు

- ఈ నెల 16 నుంచి సెప్టెంబరు 30 వరకు నిర్వహణ
- వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే అభిషేక్‌గౌడ్

పాడేరు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలో ఈనెల 16 నుంచి సెప్టెంబరు 30వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే.అభిషేక్‌గౌడ్ సూచించారు. జిల్లాలో రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సోమవారం రెవెన్యూ అ ధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈనెల 15వ తేదీన లాంఛనంగా రెవెన్యూ సదస్సులను ప్రారంభిస్తారని, 16 తేదీ నుంచి రెగ్యులర్‌గా వాటిని నిర్వహించాలన్నారు. ఇందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలను రెవెన్యూ అధికారులు సిద్ధం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్‌గౌడ్ అన్నారు. ప్రస్తుతం ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ... మిగతా 8వ పేజీలో

సాయుధ పోరాట యోధుడు పండు పడాల్

- పోలీస్ స్టేషన్లపై దాడిలో కీలక పాత్ర
- అల్లూరి ముఖ్య అనుచరుడుగా గుర్తింపు
- బ్రిటీష్ పోలీసులకు పట్టుబడి అండమాన్‌లో జైలు జీవితం
- నేడు బోనంగి పండు పడాల్ జయంతి

చింతపల్లి, ఆగస్టు 12: బ్రిటీష్ పాలకుల దురాగతాలపై సాయుధ పోరాటం చేపట్టిన గిరిజన స్వాతంత్ర్య ఉద్యమ వీరుల్లో బోనంగి పండు పడాల్ ఒకరు. అల్లూరి సీతారామరాజు అనుచరుడుగా సాయుధ పోరాటం సాగించి పలు దాడుల్లో ఆయన కీలక పాత్ర పోషించాడు. అల్లూరి మరణం అనంతరం బ్రిటీష్ పోలీసులకు పట్టుబడి సుదీర్ఘకాలం అండమాన్‌లో జైలు జీవితం అనుభవించి, అక్కడే తనువు చాలించాడు. ఆగస్టు 13 ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం.

చింతపల్లి మండలం గొందిపాకలు గ్రామ పంచా యతీకి చెందిన బోనంగి అండయ్య, బంగారమ్మల దంపతులకు పండు పడాల్ 1890 ఆగస్టు 13న జన్మించాడు. 30 ఏళ్ల వయస్సులో అదే గ్రామానికి చెందిన లింగయమ్మను వివాహం చేసుకున్నాడు. అప్పటికే ఏజెన్సీలో బ్రిటీష్ పాలకుల దురాగతాలు పెచ్చుమీరిపోయాయి.అదే సమ యంలో అల్లూరి సీతారామ రాజు మన్యంలో చేపట్టిన సా యుధ పోరాటానికి ఆకర్షితుడై న పోరాటానికి సిద్ధమయ్యాడు. ఆ సమ యానికి అతని భార్య ఎనిమిది నెలల గర్భిణి


గొందిపాకలులో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన పడాల్ విగ్రహం

పోలీస్ స్టేషన్లపై దాడుల్లో పండు పడాల్ పాత్ర

అల్లూరితో కలిసి పోలీసు స్టే షన్లపై దాడుల్లో పండు పడాల్ కూడా పాల్గొన్నారు. ప్రధా నంగా 1922 సెప్టెంబరులో కృష్ణాదేవిపేట వద్ద బ్రిటీష్ సైనికాధికారులు హైటర్, క్లవర్ట్ లను అంతమొందించిన దాడి లో ప్రధాన భూమిక పోషిం చాడు. దీంతో బ్రిటీష్ పోలీసుల హిట్‌లిస్ట్‌లో చేరాడు. నాటి నుంచి అల్లూరి సీతారామరాజు తోపాటు పండు పడాల్‌ను పట్టుకునేందుకు బ్రిటీష్ పోలీ సులు ప్రయత్నించడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు.



పండు పడాల్ (ఫైల్ ఫొటో)

బ్రిటీష్ పోలీసులకు పట్టించిన సోదరి

అల్లూరి మరణం అనంతరం పండు పడా ల్ కోసం బ్రిటీష్ పోలీసులు గాలింపు చర్య లను విస్తృతం చేశారు. ఈ క్రమంలో అతని కుటుంబ సభ్యులను చిత్రహింసలకు గురిచేసే వారు. దీంతో పండు పడాల్ సోదరి రామ యమ్మ భోజనానికి ఇంటికి పిలిచి బ్రిటీష్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు 1924 జూన్‌లో అరెస్టు చేశారు.

సుదీర్ఘకాలంగా జైలు జీవితం..

పండు పడాల్ సుదీర్ఘకాలంగా జైలు జీవితాన్ని ... మిగతా 8వ పేజీలో


అధికారులతో సమావేశమైన ఐటీడీఏ పీవో అభిషేక్

21న గిరి విద్యార్థుల సామర్థ్యంపై బేస్ లైన్ టెస్ట్

- అధికారులకు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ ఆదేశం
- మార్కుల ఆధారంగా విద్యార్థుల గ్రేడింగ్
- సీ, డీ గ్రేడుల విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్

పాడేరు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేందుకు ఈనెల 21న బేస్ లైన్ పరీక్షలు నిర్వహించాలని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం తన కార్యాలయంలో గిరిజన సంక్షేమాధికారులు, విద్యాశాఖ అధికారులతో బేస్‌లైన్ పరీక్షల నిర్వహణ, విధి విధానాలపై నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. డివిజన్‌లోని అన్ని స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ఈ నెల 17, 18 తేదీల్లో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి బేస్‌లైన్ టెస్ట్ నిర్వహణపై అవగాహన కల్పించాలని డీఈవో, గిరిజన సంక్షేమ విద్యాశాఖ డీడీలను ఆదేశించారు. ప్రశ్నపత్రాల తయారీ, జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా జరగాలన్నారు. బేస్‌లైన్ టెస్ట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఏ, బీ, సీ, డీ గ్రేడ్‌లుగా విభజించి సీ, డీ గ్రేడ్‌ల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యా ప్రమాణాలు మెరుగుపరచి ఏ,బీ గ్రేడ్లకు తీసుకురావాలన్నారు. ప్రధానంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ, ప్రాథ మిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలన్నారు. సమావేశంలో డీఈవో పి.బ్రహ్మాజీరావు, టీడబ్ల్యూ డీడీ ఐ.కొండలరావు, ఏటీడబ్ల్యూవో ఎల్.రజని, ఎంఈవోలు సీహెచ్.సరస్వతి, కె.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

క్రైం... crime news

భీమలింగేశ్వరస్వామి ఆలయంలో చోరీ


ఇరువాడ బైపాస్‌లో చోరీ జరిగిన భీమలింగేశ్వరస్వామి ఆలయం

సబ్బవరం, ఆగస్టు 12: మండలంలోని ఇరువాడ గ్రామంలో బైపాస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ప్రముఖ పురాతన భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. సుమారు రూ.లక్ష విలువైన ధారపాత్రను దొంగలు అపహరించుకుపోయారు. దీనికి సంబంధించి ఆలయ ఈవో రాధా సులోచన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఆలయ అర్చకులు దంతులూరి లక్ష్మీకృష్ణ కల్యాణ శర్మ యథావిధిగా ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో ఆలయం తలుపులు మూసి వేసి ఇంటికి వెళ్లిపోయారు. సోమవారం ఉదయం కొందరు భక్తులు స్వామివారి దర్శనానికి ఆలయానికి వచ్చారు. అయితే ఆలయం తలుపులు తీసి ఉండడంతో లోపలికి వెళ్లి చూశారు. ఆలయంలో విలువైన ధారపాత్ర లేకపోవడంతో భక్తులు అర్చకులు కల్యాణ్‌శర్మకు ఫోన్ చేసి విషయం తెలియజేశారు. ఆయన ఆలయానికి వచ్చి చూసి ఈవోకు సమాచారం ఇచ్చారు. ఈవో రాధా సులోచన, అర్చకులు కల్యాణశర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పిన్నింటి రమణ తెలిపారు.

అదృశ్యమైన యువకుడు శవమయ్యాడు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు


మృతుడు కృష్ణ (ఫైల్)

రావికమతం, ఆగస్టు 12: అదృశ్యమైన టి.అర్జాపురం యువకుడు కోరుబిల్లి కృష్ణ (26) శవమై జీడి చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. దీనిపై కొత్తకోట ఎస్ఐ లక్ష్మణరావు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఎస్ఐ అందించిన వివరాలిలా ఉన్నాయి.

మండలంలోని టి.అర్జాపురం ఎస్సీ కాలనీకి చెందిన కోరుబిల్లి కృష్ణకు కాకినాడ జిల్లా సత్యవరానికి చెందిన మహంకాళితో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. మృతుడు కృష్ణ పది రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అతడి ఆచూకీ కోసం భార్య, తల్లిదండ్రులు గాలించినా కనిపించలేదు. అయితే శనివారం సాయంత్రం జి.చీడిపల్లి సమీపంలోని జీడి తోటలో కృష్ణ పెదనాన్న కోరుబిల్లి అప్పారావు చెట్లను నరికిస్తుండగా దుర్వాసన రావడంతో వెళ్లి చూడగా జీడి చెట్టుకు వేలాడుతూ కృష్ణ కనిపించాడు. మృతదేహం పాడవడంతో భార్య కుటుంబ సభ్యులు వచ్చి ఘటన స్థలంలో ఉన్న చెప్పుల ఆధారంగా కృష్ణదేనని గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ లక్ష్మణరావు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి వెళ్లి శవ పంచనామా చేయించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. భార్య మహకాంళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ లక్ష్మణరావు సోమవారం తెలిపారు.

బస్సులోనే ప్రాణం విడిచాడు

- డయాలసిస్ చేయించుకొని వస్తుండగా ఘటన


బస్సులో ప్రాణం విడచిన బూలేశ్వరరావు

చోడవరం, ఆగస్టు 12: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి బస్సులోనే ప్రాణం విడిచిన విషాద ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. బుచ్చెయ్యపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన సీతా బూలేశ్వరరావు (55)కు రెండు కిడ్నీలు చెడిపోవడంతో విశాఖ పట్నంలోని ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. డయాలసిస్ కోసం సోమవారం విశాఖ వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చేందుకు మధ్యాహ్నం ఆర్టీసీ బస్సు ఎక్కాడు. అడ్డూరు వద్దకు వచ్చేసరికి అతని పరిస్థితి విషమించడంతో బస్సు సిబ్బంది ఆపి, అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. ఈలోగా విశాఖపట్నం వెళుతున్న ఓ అంబులెన్స్‌ను ఆపడంతో అందులోని సిబ్బంది వచ్చి, బస్సులో పడిపోయిన బూలేశ్వరరావును పరీక్షించి మృతి చెందినట్టు నిర్ధారించారు. బస్సులో బూలేశ్వరరావుకు సాయంగా వచ్చిన అతని కుమారుడు బంధువులకు సమాచారం అందించాడు. ఈలోగా బస్సు సిబ్బంది బూలేశ్వరరావును చోడవరం వరకూ తీసుకుని వచ్చి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. బస్సులో ప్రయాణిస్తూ ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుడి ఉదంతం మిగతా ప్రయాణికులను వేదనకు గురిచేసింది. కాగా బూలేశ్వరరావుకు భార్య, కుమారుడు ఉన్నారు.

కోమళ్లపూడిలో నాటు తుపాకీ స్వాధీనం

బుచ్చెయ్యపేట, ఆగస్టు 12: లైసెన్స్ లేకుండా వేటకు వెళుతున్న వ్యక్తి నుంచి నాటు తుపాకీ స్వాధీనం చేసుకున్నట్టు సోమవారం ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు. అందిన సమాచారం మేరకు కోమళ్లపూడికి చెందిన దాసరి సత్యారావును విచారించగా, తాను విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం గొల్జాం గ్రామానికి చెందిన ఎం.సత్యానారాయణ నుంచి రూ.8 వేలకు నాటు తుపాకీ కొనుగోలు చేసినట్టు సత్యారావు తెలిపాడన్నారు. అతని వద్ద నుంచి తుపాకీతోపాటు సురాకారం, గంధకం, నల్లబొగ్గు, గన్ ఫౌడర్, సైకిల్ బాల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. సత్యారావుతో పాటు తుపాకీ అమ్మిన సత్యనారాయణను అరెస్టు చేసినట్టు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

రేకుల షెడ్డు పైనుంచి పడి ఒకరి మృతి


మృతుడు రామారావు (ఫైల్ ఫొటో)

పరవాడ, ఆగస్టు 12: ప్రమాదవశాత్తూ రేకుల షెడ్డు పైనుంచి కింద పడిపోవడంతో ఒకరు మృతి చెందారు. జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో సోమవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పరవాడ సీఐ బాల సూర్యారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గాజువాక ప్రాంతానికి చెందిన పంచదార్ల రామారావు(40) దేశపాత్రునిపాలెం సమీపంలో గల థావత్తు దాబా సెంటరులో గత కొంతకాలంగా క్యాషియర్ పని చేస్తున్నారు. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో దాబా సెంటర్ పైకప్పు నుంచి నీరు కింద పడుతోంది. దీంతో రామారావుతో పాటు దాబా యజమాని జగదీశ్, అక్కడ పనిచేస్తున్న జేమ్స్, ప్రసాద్ కలిసి నీరు కారుతున్న ప్రదేశంలో సిమెంట్ వేసి ప్లాస్టింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రామారావు ప్రమాదవశాత్తూ కాలు జారి కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు రేపు

అచ్యుతాపురం, ఆగస్లు 12: యోకోహామా కర్మాగారంలో ఉద్యోగాలకు స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్‌లో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. 2020-23 మధ్య కాలంలో డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పాసైన మహిళా అభ్యర్థులు, 18-24 మధ్య వయసు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. ఉదయం పది గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 97012 41753 ఫోన్ నంబరును సంప్రతించాలని కోరారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	70.00
లైవ్ ధర	90.00
విత్ స్కిన్	150.00
స్కిన్ లెస్	160.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	485
విజయనగరం	489
శ్రీకాకుళం	489

పెచ్చుమీరిన ఆకతాయిల ఆగడాలు

- జేఎన్ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో గంజాయి, మద్యం మత్తులో హల్‌చల్
- కాలనీవాసులతో తరచూ ఘర్షణలు
- ప్రశ్నించిన వారి ఇళ్లపై దాడులు
- బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న కాలనీవాసులు


జేఎన్ఎన్‌యూఆర్‌ఎం కాలనీ


ఏసీ బాక్సును కిందకు లాగేయడంతో వేలాడుతున్న దృశ్యం (ఫైల్ ఫొటో)

పరవాడ, ఆగస్టు 12: గొర్లివానిపాలెం పంచాయతీ పరిధి జేఎన్ఎన్‌యూఆర్‌ఎం కాలనీ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఇక్కడ నివాసం ఉండే కొంతమంది యువత గంజాయి, మద్యం మత్తులో మునిగి తేలుతున్నారు. ఇళ్లపై దాడులకు దిగుతూ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. దీంతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

పరవాడ పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా జేఎన్ఎన్‌యూఆర్‌ఎం కాలనీ ఉంది. ఇక్కడ సుమారు రెండు వేల కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, యూపీ రాష్ట్రాలకు చెందిన వారు ఈ కాలనీలో అద్దెకు ఉంటున్నారు. కాలనీ ఏర్పాటై సుమారు 10 ఏళ్లు కావస్తున్నది. తొలినాళ్లలో కాలనీలో ఇళ్లు చాలా వరకు ఖాళీగానే ఉండేవి. అయితే పరవాడ ప్రాంతంలో ఫార్మాసిటీ, ఎన్టీపీసీ పరిశ్రమలు ఏర్పాటు కావడంతో ఇక్కడ కాలనీలోని ఇళ్లకు డిమాండ్ ఏర్పడింది. తొలినాళ్లలో ఎంతో ప్రశాంతంగా ఉండే ఈ కాలనీలో ఇటీవల స్థానికంగా ఉంటున్న కొంతమంది యువత గంజాయి, మద్యానికి బానిసలయ్యారు. గంజాయి వ్యాపారం కూడా గుట్టు చప్పుడు కాకుండా సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంజాయి, మద్యం సేవించి తరచూ కాలనీవాసులతో ఘర్షణలకు దిగుతున్నారు. ఎవరైనా నిలదీస్తే వారి ఇళ్లపై దాడులకు దిగుతున్నారు. ఇదే విధంగా కాలనీలోని తిప్పాని శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇంటిపై ఇటీవల అల్లరి మూకలు దాడులు చేశాయి. ఇంటి బయట చెత్తతో పాటు ఎంగిలి ఆహార పదార్థాలను విడిచిపెట్టారు. ఏసీ ఫ్యాన్ బాక్సును ధ్వంసం చేశారు. శ్రీనివాసరావుకు చెందిన ద్విచక్ర వాహనాన్ని కూడా ధ్వంసం చేయడానికి యత్నించారు. ఇళ్ల ముందు కూర్చోవడానికి కాలనీలోని పలుచోట్ల సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయగా, వాటిని కూడా కొన్ని చోట్ల ధ్వంసం చేశారు. తరచూ ఇలాంటి సంఘటనలు కాలనీలో చోటుచేసుకోవడంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. రాత్రి ఎనిమిది గంటల సమయంలో కొంతమంది యువత గంజాయి, మద్యం సేవించి గ్రూపులుగా విడిపోయి ద్విచక్ర వాహనాలతో కాలనీ వీధుల్లో బైక్ రైడ్ నిర్వహిస్తున్నారు. దీని వల్ల రోడ్డు ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉంది. అలాగే మద్యం సేవించిన అనంతరం బాటిళ్లను పగులగొట్టి సమీపంలో ఉన్న జర్నలిస్టుల లేఅవుట్‌లో పడేస్తున్నారు. ఆ ప్రాంతమంతటినీ అధ్వానంగా మార్చేశారు.

విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలు

కాలనీకి సమీపంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఉన్నాయి. కళాశాల, పాఠశాల విడిచిపెట్టే సమయానికి అల్లరిమూకలు బైక్‌లతో విద్యార్థినుల ముందు ర్యాష్ రైడ్ చేయడంతో పాటు హారన్ కొడుతూ వెకిలి చేష్టలకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో వీరి చేష్టలు మరీ పెచ్చుమీరిపోయాయి. ఇదే విషయమై ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యంతో కలిసి కాలనీ మహిళలు పరవాడ సీఐ బాల సూర్యారావుకు ఫిర్యాదు చేశారు. కాలనీలో రోజూ రాత్రి వేళ పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని, కళాశాల, పాఠశాల విడిచిపెట్టే సమయానికి ఆయా ప్రాంతాల్లో పోలీసులను మఫ్టీలో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

మారనున్న మండల పరిషత్ పాలకవర్గంలో సమీకరణలు

- ఆరుగురు వైసీపీ సభ్యుల్లో నలుగురు జనసేనలో చేరిక
- మార్పు అనివార్యమని జోరుగా చర్చ

ఎలమంచిలి, ఆగస్టు 12: ఎలమంచిలి మండల పరిషత్ పాలకవర్గంలో సమీకరణలు మారనున్నాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఎలమంచిలి మునిసిపాలిటీ ఏర్పడిన తరువాత ఏడు ఎంపీటీసీ స్థానాలతో మండల పరిషత్ పాలకవర్గం ఏర్పడింది. ఎలమంచిలి మండలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలకు గతంలో ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో టీడీపీ అధిష్ఠానం నిర్ణయం మేరకు ఆ పార్టీ అభ్యర్థులెవరూ ఎన్నికల్లో పోటీ చేయలేదు. దీంతో అన్ని స్థానాలను వైసీపీ గెలుచుకుంది. ఎంపీపీగా బోదెపు గోవింద్, వైస్ ఎంపీపీలుగా రాజాన శేషు, ఎస్.ఉమాలు ఎన్నికయ్యారు. ఏడుగురు ఎంపీటీసీ సభ్యులతో పాటు కోఆప్షన్ సభ్యుడు సిద్దా నూకేశ్వరావులతో కలిపి మండల పరిషత్ పాలకవర్గం ఏర్పడింది. ఏడుగురు ఎంపీటీసీ సభ్యులకు గాను ఏటికొప్పాక-2 ఎంపీటీసీ నగిరెడ్డి దేవుడమ్మ మృతి చెందారు. మిగిలిన ఆరుగురు సభ్యుల్లో నలుగురు జనసేన పార్టీలో చేరిపోయారు. నాలుగు రోజుల క్రితం వైస్ ఎంపీపీలు రాజాన శేషు, ఎస్.ఉమాలతో పాటు ఎంపీటీసీ సభ్యులు బుర్రే శివలక్ష్మి, నగిరెడ్డి అమ్మాజీ భర్త అచ్చియ్యనాయుడులు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఎంపీపీ బొదెపు గోవింద్, బయ్యవరం ఎంపీటీసీ సభ్యుడు వి.రామగణేశ్ మాత్రమే వైసీపీలో మిగిలారు. ఈ నేపథ్యంలో మండల పరిషత్ పాలకవర్గం సమీకరణలు మారవచ్చన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

తప్పుడు ఫిర్యాదులతో గ్రామాభివృద్ధికి విఘాతం

- హోం మంత్రికి రాజయ్యపేట మత్స్యకార నాయకుల ఫిర్యాదు


హోం మంత్రికి ఫిర్యాదు చేస్తున్న రాజయ్యపేట పెద్దలు, మత్స్యకార నేతలు

నక్కపల్లి, ఆగస్టు 12: మండలంలోని రాజయ్యపేట మత్స్యకార గ్రామ పంచాయతీపైనా, పంచాయతీ సెక్రటరీపై తరచూ ఈ గ్రామానికి చెందిన ఒక యువకుడు తప్పుడు ఫిర్యాదులు, ఆరోపణలు చేయడం వల్ల గ్రామాభివృద్ధి కుంటుపడుతోందని ఆ గ్రామ పెద్దలు, టీడీపీ మత్స్యకార నాయకులు వాపోయారు. ఈ మేరకు సోమవారం రాత్రి హోం మంత్రి వంగలపూడి అనితకు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ పిక్కి అప్పలనర్స కుమారుడు పిక్కి కామేశ్వరరావు వార్డు సభ్యుడిగా వున్నప్పుడు ఆయనపై ఆ యువకుడు లేనిపోని ఆరోపణలు చేసేవాడని, పంచాయతీ సెక్రటరీపై కూడా మూడేళ్ల నుంచి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నాడని హోం మంత్రికి తెలిపారు. ఆ యువకుడు చేసిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులు విచారణ జరిపితే విచారణకు గైర్హాజరవుతున్నాడని చెప్పారు. ఈ కారణంగా తమ గ్రామంలో పనిచేయడానికి ఏ అధికారి ముందుకురావడం లేదని, తప్పుడు ఫిర్యాదులు వల్ల గ్రామానికి చెడ్డపేరు వస్తోందని హోం మంత్రికి తెలిపారు. ఆమెను కలిసిన వారిలో రాజయ్యపేట టీడీపీ మత్స్యకార నాయకులు వున్నారు.

టీచర్ల సర్దుబాటును నిలిపివేయాలని వినతి


డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

తుమ్మపాల, ఆగస్టు 12 : ప్రభుత్వం తలపెట్టిన టీచర్ల సర్దుబాటును వెంటనే నిలుపుదల చేయాలని ఫ్యాప్టో చైర్మన్ గొంది చినబ్బాయి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డీఈవో ఎం. వెంకటలక్ష్మిని ఫ్యాప్టో అనకాపల్లి జిల్లా నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నంబరు 117ని రద్దు చేస్తేనే గాని టీచర్ల సర్దుబాటును ఒప్పుకోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వైసుధాకర్, పరదేశి, రవీంద్రబాబు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

దువ్వాడ మీదుగా హైదరాబాద్, సంత్రాగచ్చి మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 12: స్వాతంత్ర్య దినోత్సవ వారాంతపు సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వయా దువ్వాడ మీదుగా హైదరాబాద్, సంత్రాగచ్చి మధ్య ఒక ట్రిప్పు (రానుపోను) ఏసీ ప్రత్యేక రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. 07069 నంబరు గల ప్రత్యేక రైలు ఈనెల 14న (బుధవారం) ఉదయం 5.30 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి రాత్రి 7.30 గంటలకు దువ్వాడ, మర్నాడు మధ్యాహ్నం 12.00 గంటలకు సంత్రాగచ్చి చేరుతుంది. తిరిగి 07070 నంబరు గల ప్రత్యేక రైలు ఈనెల 15న (గురువారం) మధ్యాహ్నం 3.50 గంటలకు సంత్రాగచ్చిలో బయలుదేరి మర్నాడు ఉదయం 5.38 గంటలకు దువ్వాడ, సాయంత్రం 5.30 గంటలకు హైదరాబాద్ చేరుతుంది.

దువ్వాడ మీదుగా నడుస్తున్న ప్రత్యేక రైళ్లు పొడిగింపు

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దువ్వాడ మీదుగా వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న పలు రైళ్లను రానుపోను మరో నాలుగు ట్రిప్పులు పొడిగించినట్టు సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. వీటిలో ఎర్నాకులం -పాట్నా (06085) అన్ రిజర్వ్‌డ్ రైలును ఈనెల 16 నుంచి వచ్చే నెల ఆరు వరకు (ప్రతి శుక్రవారం), తిరుగు ప్రయాణంలో పాట్నా-ఎర్నాకులం (06086) అన్ రిజర్వ్‌డ్ రైలును ఈనెల 19 నుంచి వచ్చే నెల తొమ్మిది వరకు (ప్రతి సోమవారం), కొయంబత్తూర్- బరౌని ఎక్స్‌ప్రెస్ (06059) ఈనెల 13 నుంచి వచ్చే నెల మూడు వరకు (ప్రతి మంగళవారం), తిరుగు ప్రయాణంలోని బరౌని-కొయంబత్తూరు ఎక్స్‌ప్రెస్ (06060) ఈనెల 16 నుంచి వచ్చే నెల తొమ్మిది వరకు (ప్రతి శుక్రవారం) నడుపుతారు. అలాగే, కొయంబత్తూర్-ధనబాద్ ఎక్స్‌ప్రెస్ (06063) ఈనెల 16 నుంచి వచ్చే నెల ఆరు వరకు (ప్రతి శుక్రవారం), తిరుగు ప్రయాణంలోని ధనబాద్-కొయంబత్తూర్ ఎక్స్‌ప్రెస్ (06 064) ఈనెల 19 నుంచి వచ్చే నెల తొమ్మిది వరకు (ప్రతి సోమవారం), తిరునెల్వేలి-షాలిమార్ ఎక్స్‌ప్రెస్ (06087) ఈనెల 15నుంచి వచ్చేనెల ఐదు వరకు (ప్రతి గురువారం), తిరుగు ప్రయాణంలోని షాలిమార్-తిరునెల్వేలి ఎక్స్‌ప్రెస్ (06088) ఈనెల 17 నుంచి వచ్చే 17 వరకు (ప్రతి శనివారం) అందుబాటులో ఉంటాయన్నారు.

నేటి మధ్యాహ్నం వరకే అప్పన్న దర్శనాలు

సింహాచలం, ఆగస్టు 12 : అప్పన్న సోదరీమణులు, సింహగిరి ప్రజల ఆరాధ్య దేవతలు పాదాలమ్మ, పుట్ట బంగారమ్మ వార్షిక పండుగ పురస్కరించుకుని మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల వరకు మాత్రమే భక్తులకు దర్శనాలు లభిస్తాయని దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం ప్రభాతారాధనలు ముగిసిన తరువాత ఉదయం 6.30 గంటల నుంచి భక్తులకు యథావిధిగా దర్శనాలు లభిస్తాయని చెప్పారు. 14న సుప్రభాతసేవ, ప్రభాత ఆరాధన సేవా టికెట్ల విక్రయాలు రద్దు చేసినట్టు ప్రకటించారు.

కలకలం రేపిన శిశువు విక్రయ వ్యవహారం

రూ.7.5 లక్షలకు బేరం

బిడ్డ తండ్రితోపాటు తొమ్మిది మంది అరెస్టు

మరికొందరు నిందితుల కోసం పోలీసులు గాలింపు

కేజీహెచ్‌లోని డయాగ్నోస్టిక్ సెంటర్ టెక్నీషియన్ మధ్యవర్తిత్వం

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నగరంలో కలకలం రేపిన ఆడ శిశువు విక్రయం కేసులో తొమ్మిది మందిని త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. శిశువును వైద్య చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు, నిందితులను రిమాండ్‌పై కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ కేసులో మరికొందరిని అరెస్టు చేయాల్సి ఉండడంతో పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించడంలో గోప్యత పాటిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

కంచరపాలెం సమీపంలోని కప్పరాడ ప్రాంతవాసి ఐదు నెలల కిందట ప్రసవం కోసం కేజీహెచ్‌లో చేరింది. ఆ సమయంలో వైద్యులు స్కానింగ్ చేయాల్సి ఉండడంతో ఆస్పత్రి ఆవరణలోని మెడాల్ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్‌కు పంపించారు. అక్కడ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఆమెతో మాటలు కలిపాడు. దంపతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్టు గుర్తించాడు. పుట్టబోయే బిడ్డను విక్రయిస్తే రూ.పది లక్షలు వరకూ వస్తాయని ఆశచూపించాడు. ఆర్థిక ఇబ్బందులతోపాటు వారి అనారోగ్యం కారణంగా శిశువును విక్రయించేందుకు ఆ దంపతులు సంసిద్ధత వ్యక్తంచేశారు. దీంతో అతను..ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న తన స్నేహితుడికి విషయం చేరవేశాడు. ఇద్దరూ కలిసి పిల్లల కోసం అప్పటికే తమను సంప్రతించిన రాంబిల్లి ప్రాంతానికి చెందిన దంపతులకు సమాచారం ఇచ్చారు. రాంబిల్లికి చెందిన ఇద్దరు పెళ్లి చేసుకోకుండా గత పదేళ్లగా సహజీవనం చేస్తున్నారు. తమ వృద్ధాప్యంలో బాగోగులు చూసేందుకు బిడ్డ అవసరమని శిశువును కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఆస్పత్రిలో ఉండగా శిశువును విక్రయిస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుంది కాబట్టి కొన్నాళ్ల తర్వాత తీసుకువెళ్లేలా ఇరువర్గాలకు మధ్యవర్తులుగా ఉన్నవారు చెప్పారు. దీని ప్రకారం శిశువుకు ఐదు నెలలు రావడంతో ఆస్పత్రి డయాగ్నోస్టిక్ సెంటర్ టెక్నీషియన్‌తోపాటు ల్యాబ్ టెక్నీషియన్‌లు ఆడశిశువు తల్లిదండ్రులను సంప్రతించారు. శిశువును విక్రయించేందుకు తల్లి తటపటాయించడంతో ఆమె ఆడపడుచుతోపాటు మరికొందరు కుటుంబసభ్యుల ద్వారా మధ్యవర్తులు ఒప్పించారు. దీంతో శనివారం రాత్రి బిడ్డను అప్పగించి, డబ్బులు తీసుకునేందుకు ఐదేళ్ల శిశువును తీసుకుని దంపతులు, ఆడపడుచు, ఇద్దరు మధ్యవర్తులు మరో ఐదుగురు కుటుంబసభ్యులు సిరిపురం సమీపంలోని హార్బర్ పార్క్ వద్దకు చేరుకున్నారు. రూ.7.5 లక్షలకు శిశువును విక్రయించేందుకు ఒప్పందం కుదరడంతో చెక్ ద్వారా ఆ మొత్తాన్ని ఇచ్చేందుకు కొనుగోలుదారులు సిద్ధమయ్యారు. ఆ సమయంలో సీపీ హెల్ప్‌లైన్ నంబర్‌కు గుర్తు తెలియని వ్యక్తులు సమాచారం ఇవ్వడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం ఇచ్చి వారిద్వారా డెకాయి ఆపరేషన్ నిర్వహించారు. శిశువుతోపాటు తల్లిని మరో తొమ్మిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని త్రీటౌన్ పోలీసులకు అప్పగించారు. శిశువును తొలుత శిశుగృహకు తరలించారు. అయితే శిశువుకు వైద్యచికిత్స అవసరం కావడంతో అక్కడి నుంచి తల్లితోపాటు కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు శిశువు భర్త సహా తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రెండు చెక్‌లు, ఆరు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ కేసులో మరికొందరు నిందితులను అరెస్టు చేయాల్సి ఉన్నందున వివరాలను బయటపెట్టడం లేదని త్రీటౌన్ సీఐ పార్థసారధి వివరించారు.

పాచిపోయిన చికెన్ జాయింట్లు

- రోజుల తరబడి నిల్వ ఉంచిన చికెన్ లాలీ పప్‌లు, కర్రీ
- ఇన్నోసెంట్ బ్యాచిలర్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్, గ్రీన్ వ్యాలీ రెస్కో కేఫ్‌లలో ఆహార భద్రత,
- ప్రమాణాల శాఖ అధికారులు జరిపిన తనిఖీల్లో బహిర్గతం
- 4 రోజుల క్రితం మిగిలిన ఆహార పదార్థాలను వేడి చేసి వడ్డిస్తున్నట్టు గుర్తింపు
- ల్యాబ్‌కు నమూనాలు


నిల్వ ఉంచడంతో కుళ్లిపోయినట్టు కనిపిస్తున్న ఆహార పదార్థాలు

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నగరంలో కొన్ని రెస్టారెంట్ల నిర్వాహకుల తీరు మారడం లేదు. రోజుల తరబడి నిల్వ ఉన్న ఆహార పదార్థాలను వేడి వేసి వినియోగదారులకు వడ్డిస్తున్నారు. జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీపీబీ నందాజీ ఆదేశాల మేరకు సోమవారం జీవీఎంసీ పరిధిలో ఆహార భద్రత, ప్రమాణాల శాఖకు చెందిన ఇన్‌స్పెక్టర్లు జరిపిన తనిఖీల్లో ఒళ్లు గగుర్పొడిచే విషయాలు వెలుగుచూశాయి. పాత జైలు రోడ్డు, రామ్‌నగర్ ప్రాంతాల్లోని ఇన్నోసెంట్ బ్యాచిలర్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్, గ్రీన్‌వ్యాలీ రెస్కో కేఫ్‌లో రోజుల తరబడి నిల్వ ఉంచిన గుడ్లు, పాచిపోయిన చికెన్ జాయింట్లు, లాలీపప్‌లు, బూజు పట్టిన మసాలా పేస్టులు, చికెన్ కర్రీని గుర్తించారు. నాలుగు రోజుల కిందట వండగా మిగిలిపోయిన ఆహార పదార్థాలను వేడి చేసి వినియోగదారులకు అందిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇందుకోసం టేస్టీ సాల్ట్, కొన్నిరకాల కలర్స్ వినియోగిస్తున్నట్టు అధికారులు తేల్చారు. ఒక్కో హోటల్‌లో సుమారు పది కిలోల చొప్పున చికెన్ జాయింట్లు, చికెన్ కర్రీ, ఇతర ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. వాటి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఫలితాలు వచ్చిన తరువాత రెస్టారెంట్స్ నిర్వాహకులకు జరిమానా విధించడంతోపాటు తగిన చర్యలు తీసుకుంటా మని అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీలను ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ జీవీ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రానున్న రోజుల్లోనూ ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విక్రయించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నందాజీ తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, బయట ఫుడ్ తీసుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. నిల్వ ఉంచిన, పాడైన ఆహార పదార్థాలను వేడి చేసి తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. మళ్లీ మళ్లీ వేడి చేసిన ఆహారం తీసుకోవడం వల్ల వాంతులు, విరేచనాలు, జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉందంటున్నారు.

చర్యలు శూన్యం

ఆహార భద్రతా, ప్రమాణాల శాఖకు చెందిన అధికారులు తనిఖీలు చేసిన ప్రతిసారి ఈ తరహా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు బయటపడుతున్నాయి. అయితే అటువంటి రెస్టారెంట్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోకపోవడం వల్లే మిగిలిన వారికి భయం ఉండడం లేదు. అందుకే నిల్వ ఉంచిన ఆహార పదార్థాల విక్రయాలు కొనసాగుతున్నాయి. తనిఖీల్లో దొరికిన వారికి భారీగా జరిమానాలు విధించడంతోపాటు రెస్టారెంట్ సీజ్ చేయాలని, అప్పుడే ఈ తరహా ఆహార పదార్థాలు విక్రయానికి అడ్డుకట్ట పడేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులపై కేసులు: సీడీపీవో

అనంతగిరి, ఆగస్టు 12: బాల్య వివాహాలను చేస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని సీడీపీవో సంతోషికుమారి హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహాలతో జరిగే అనర్థాలపై ప్రజా ప్రతినిధులకు సోమవారం అవగాహన కల్పించారు. చదువుకునే వయస్సులో వివాహం పేరుతో ఇద్దరు చిన్నారుల జీవితాలను నాశనం చేయడం సరికాదని ఈ సందర్భంగా సీడీపీవో చెప్పారు. బాల్య వివాహాలను అరికట్టడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బాల్య విహాలు జరిగితే తప్పనిసరిగా సమాచారం ఇచ్చి ఇద్దరు చిన్నారులకు జీవితాలను కాపాడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్, మండల వ్యవసాయాధికారి లక్ష్మీనారాయణ, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పాడేరు రూరల్, ఆగస్టు 12: అన్ని నివాస గృహాలపై జాతీయ జెండాను ఎగరవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు కోరారు. ఇందుకోసం రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి లకే అబ్బాయిదొర బీజేపీ నాయకులకు రూ.10 వేలు విలువైన జాతీయ జెండాలను అందించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని సూచించారు. ప్రధాని మోదీ పిలుపునకు స్పందించిన రిటైర్డ్ ఆర్మీ 800 జాతీయ జెండాలను అందించడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాలల్లో సెమినార్‌లు నిర్వహించి స్వాతంత్ర్య సమరయోధుల గురించి విద్యార్థులకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సల్లా రామకృష్ణ, పి.రవికుమార్, కె.కృష్ణారావు, ఆర్.పాపిటిరాజు, కేవీ.రమణ, ఆనంద్, పి.రవిచంద్ర తదతరులు పాల్గొన్నారు.

గుడ్లు సరఫరా చేయని టెండరుదారులపై చర్యలు చేపట్టాలి

పాడేరు రూరల్, ఆగస్టు 12: పెదబయలు మండలంలోని మారుమూల గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు నెల రోజులుగా గుడ్లు సరఫరా చేయని టెండరుదారులపై చర్యలు చేపట్టాలని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇంజరి, కోండ్రుం, జమదంగి, కుమ్మరిగుంట, గిన్నెలకోట, తల్లాబు అంగన్‌వాడీ కేంద్రాలకు గుడ్లు, బాలామృతం, పప్పులు, వంటనూనె తదితర సరకులు సరఫరా చేయలేదన్న విషయం తమ పర్యటనలో తేలిందని చెప్పారు. అలాగే పాడేరులో కేంద్రాలకు సైతం పాడైన గుడ్లు, ముక్కిపోయిన బియ్యం, పప్పులను సరఫరా చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే పౌష్టికాహారం సరఫరాపై దృష్టిసారించాలని కోరారు.

ఏయూ జోరు

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో మెరుగుపడిన ర్యాంకు

ఓవరాల్ కేటగిరీలో 41వ స్థానానికి వర్సిటీ

యూనివర్సిటీల కేటగిరీలో 25వ స్థానం

తొలిసారి ప్రకటించిన స్టేట్ యూనివర్సిటీస్ కేటగిరీలో ఏడో స్థానం

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాకింగ్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ ఏడాది మెరుగైన స్థానం దక్కించుకుంది. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ సోమవారం సాయంత్రం ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులను విడుదల చేసింది. ఏయూ పలు కేటగిరీల్లో మెరుగైన ర్యాంకు సాధించింది. జాతీయ స్థాయిలో ఓవరాల్ కేటగిరీలో 55.97 స్కోరుతో ఏయూ 41వ స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో గడిచిన ఏడాది 76వ స్థానంలో ఉన్న ఏయూ ఏడాది వ్యవధిలో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. ఇక, విశ్వ విద్యాలయాల విభాగంలో 57.67 స్కోరుతో 25వ స్థానాన్ని సాధించింది. గత ఏడాది ఇదే కేటగిరీలో 43వ స్థానంలో నిలిచిన ఏయూ ఈసారి 18 స్థానాలను మెరుగుపరుకుంది.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ టేబుల్

సంవత్సరం	వర్సిటీ కేటగిరీ	ఓవరాల్
2020	19	36
2021	24	48
2022	36	71
2023	43	76
2024	25	41

ఇంజనీరింగ్ విభాగంలో 45.6 స్కోరుతో 90వ స్థానాన్ని దక్కించుకుంది. గత ఏడాది ఇదే విభాగంలో 94వ స్థానంలో ఉంది. ఫార్మసీ విభాగంలో ఏయూ ఫార్మసీ కళాశాల 56.11 స్కోరుతో 34వ స్థానాన్ని సాధించింది. గత ఏడాది (22వ స్థానం)తో పోలిస్తే ఏయూ ఫార్మసీ కళాశాల వెనుకబడింది. లా విభాగంలో వర్సిటీలోని న్యాయ కళాశాల 58.75 స్కోరుతో 16వ స్థానంలో, దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం 47.94 స్కోరుతో 39వ స్థాన దక్కించుకున్నాయి. అదేవిధంగా ఈ ఏడాది తొలిసారిగా విడుదల చేసిన దేశంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కేటగిరీలో ఏయూ టాప్ 10లో చోటు దక్కించుకుంది. తమిళనాడులోని అన్నా యూనివర్సిటీ ప్రథమ స్థానంలో ఉండగా, ఏయూ 65.96 స్కోరుతో ఏడో స్థానంలో నిలిచింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఉస్మానియా ఆరో స్థానంలో ఉంది.

ర్యాంకు కేటాయింపు ఎలా..?

ఈ ర్యాంకులు కేటాయించడానికి ముందు ఎన్ఐఆర్ఎఫ్ వర్సిటీలోని అనేక అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. విద్యార్థుల సంఖ్య, ఫ్యాకల్టీ అండ్ విద్యార్థుల రేషియో, పీహెచ్‌డీ చేసే విద్యార్థుల సంఖ్య, పరిశోధనలు, పబ్లికేషన్స్ ఆర్థిక వనరులు, వినియోగం, క్వాలిటీ ఆఫ్ పబ్లికేషన్స్ వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ సంస్థ ర్యాంకులను కేటాయిస్తుంది. ఏయూ మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో అన్ని విభాగాల్లో టాప్‌లో నిలిచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు.

మెరుగుపడిన ఐఐఎం ర్యాంకు..

తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఐఐఎం విశాఖపట్నం కూడా మెరుగైన ర్యాంకు సాధించింది. మేనేజ్‌మెంట్ కేటగిరీ జాబితాలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) విశాఖపట్నం 59.20 స్కోరుతో 26వ స్థానాన్ని దక్కించుకుంది. గత ఏడాది 29వ స్థానంలో నిలిచిన ఐఐఎంవీ మూడు స్థానాలను మెరుగుపరుచుకుంది. గడిచిన కొన్నాళ్లుగా ర్యాంకును మెరుగు పర్చుకుంటూ వస్తోంది. 2022లో 33వ స్థానాన్ని సాధించగా, గత ఏడాది 29, ఈ ఏడాది 26వ స్థానాన్ని దక్కించుకుంది. మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఫ్యాకల్టీ, సిబ్బంది కృషితోనే మెరుగైన ర్యాంకు సాధ్యమైందన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేద్దాం..

- జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జే.అభిషేక్‌గౌడ్
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'నాష ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం





మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు... కార్యక్రమంలో పాల్గొన్న డిగ్రీ కళాశాల విద్యార్థులు

పాడేరు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మాదక ద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా కృషి చేద్దామని జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జే.అభిషేక్ గౌడ్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో సోమవారం 'నాష ముక్త్ భారత్ అభియాన్' (ఎన్ఎంబీఏ)లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాలతో సమాజం మరింత పాడవుందని, వాటిని అరికట్టేందుకు అందరం కృషి చేద్దామని కోరారు. ప్రధానంగా యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులైతే ఆ దేశం అన్ని రంగాల్లోనూ నష్టపోతుందన్నారు. వాటివల్ల శారీరక, మానసిక, ఆర్థిక సమస్యలు తలెత్తుతాయని, వాటిని సమూలంగా నిర్మూలించకపోతే మానవ సమాజానికి ముప్పు వాటిల్లుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల విద్యార్థి దశ నుంచి మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను గుర్తించాలని, దానిపై ఇతరకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అలాగే వాటి అక్రమ రవాణా, వినియోగం కారణంగా చట్టపరమైన కేసులు నమోదైతే, ఆ వ్యక్తులు సమాజంలో ఉనికి కోల్పోతారన్నారు. అందువల్ల మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జేసీ కోరారు. ఐటీడీఏ పీవో వి.అభిషేక్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'నాష ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మాదక ద్రవ్యాల నియంత్రణపై అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమ విద్యాశాఖ డీడీ ఐ.కొండలరావు, టీడబ్ల్యూ స్పెల్ డిప్యూటీ కలెక్టర్ వీవీఎస్.శర్మ, ఏటీడబ్ల్యూవో ఎల్.రజని, డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వి.రమేశ్‌బాబు, ఎన్ఎస్ఎస్ పీవోలు డి.గణేశ్, జి.గౌరిశంకరరావు, జి.ధామోదర్, ఎంపీడీవోలు సాయినవీన్, తాహసీల్దార్ రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో గర్భిణులకు మెరుగైన సేవలు

డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కృష్ణారావు



చికిత్స కోసం వచ్చిన గర్భిణులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ కృష్ణారావు

చింతపల్లి, ఆగస్టు 12: ఏరియా ఆస్పత్రిలో గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వైద్య విధాన పరిషత్ డీసీహెచ్ఎస్ డాక్టర్ కె.కృష్ణారావు చెప్పారు. సోమవారం ఆస్పత్రిని ఆయన సందర్శించారు. వార్డులు, ల్యాబ్, ఓపీ గదులను పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో డీసీహెచ్ఎస్ మాట్లాడుతూ వారం రోజుల క్రితం వరకు ఏరియా ఆస్పత్రిలో ఒక వైద్యాధికారి మాత్రమే అందుబాటులో ఉన్నారని, ఆమె సెలవు పెడితే గర్భిణులకు పరీక్షలు జరిగేవి కాదని చెప్పారు. దీంతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న గైనికాలజిస్టులు ప్రవీణ, శ్రీలతను ఏరియా ఆస్పత్రికి పంపించామన్నారు. ప్రవీణ విధుల్లో చేరగా శ్రీలత మరో వారం రోజుల్లో చేరుతారన్నారు. సిజేరియన్లు నిర్వహించేందుకు అనస్థీషియా పోస్టు భర్తీచేయాలని హెల్త్ డైరెక్టర్‌ను కోరినట్టు చెప్పారు. ఏరియా ఆస్పత్రిలో నియమితులైన అనస్థీషియా విక్రమ్ అనధికార సెలవులో ఉండడంతో మంగళవారం విధులకు హాజరుకావాలని ఉత్తర్వులు జారీ చేశామన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న గౌతం ఉద్యోగానికి రాజీనామా చేశారని, ఈ పోస్టును భర్తీ చేయాలని ఉన్నతాధికారులను కోరామని ఆయన తెలిపారు. ఏరియా ఆస్పత్రి నూతన భవనం అందుబాటులోకి వస్తే వైద్యులు, రోగులకు ఇబ్బందులు తప్పుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖరరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ మాత పద్మావతి పాల్గొన్నారు.

కాషాయం తయారీపై శిక్షణ



ఉబలగరువు గ్రామంలో రైతులకు కాషాయం తయారిపై శిక్షణ ఇస్తున్న సిబ్బంది

జి.మాడుగుల, ఆగస్టు 12: ప్రకృతి వ్యవసాయంలో కషాయంపై తయారీపై శిక్షణ కల్పిస్తున్నట్టు ప్రకృతి వ్యవసాయ ఎం.నిట్టాపుట్టు యూనిటీ ఇన్‌చార్జి ఎం.ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం సింగర్భ పంచాయతీ ఉబలగరువులో ప్రకృతి వ్యవసాయ సాగులో జీవామృతలు కాషాయం తయారీ విధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 52 గ్రామైక్య సంఘాలకు చెందిన మహిళా రైతులకు ఈ పద్ధతి ద్వారా సూచనలు చేస్తున్నామన్నారు. వ్యవసాయంలో ఈ విధానం వల్ల చీడపురుగులు వంటి కీటకాలకు నివారించవచ్చన్నారు. అలాగే రసాయన ఎరువుల అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గణపతి, రామలింగం, మహేశ్వరి, కృష్ణారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అరకు పరిశుభ్రత బాధ్యత అందరిది



మెయిన్ రోడ్డు డివైడర్‌పై తుప్పలు, చెత్త తీయిస్తున్న సర్పంచ్ దాసుబాబు

అరకులోయ, ఆగస్టు 12: అరకులోయ పరిశుభ్రత బాధ్యత అందరిపైనా ఉందని పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు స్పష్టం చేశారు. అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందిన అందాల అరకులోయను చెత్తాచెదారంతో నింపి వేయడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సోమవారం అరకులోయలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. పారిశుధ్యంపై ఇప్పటికే వ్యాపారులు, ప్రజలను హెచ్చరించినా పద్ధతి మార్చుకోవడం లేదని, ఇకపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ సీసాలు, ఇతర చెత్తాచెదారాన్ని ఎక్కడబడితే అక్కడ వేయకూడదని, నిర్దేశిత చెత్త బుట్టలోనే పడేయాలని ఆయన సూచించారు. అరకులోయకు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు అందరూ సహాయ సహకారాలు అందించాని దాసుబాబు విజ్ఞప్తి చేశారు.

మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

అరకులోయ, ఆగస్టు 12: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ చలపతిరావు తెలిపారు. కళాశాలలో మొదటి కౌన్సెలింగ్‌లో సీటు పొందిన విద్యార్థినులు ఒరిజినల్ ధ్రువపత్రాలు పరిశీలన చేయించుకోవాలని సూచించారు. మొత్తం 280 సీట్లకుగాను 255 మంది మొదటి కౌన్సెలింగ్‌లో సీట్లను పొందినట్టు చెప్పారు. ఈ నెల 16వ తేదీ వరకు కళాశాలలో ప్రవేశాలు పొందడానికి అవకాశం ఉందని వారు తెలిపారు.

'సచివాలయ వ్యవస్థ ప్రక్షాళన నిర్ణయం మంచిదే..'

అనంతగిరి, ఆగస్టు 12: గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ ప్రక్షాళనకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచిదేనని, దీన్ని స్వాగతిస్తున్నామని పశువైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు, కాశీపట్నం పశువైద్యాధికారి సాగిరి గణేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఆలోచన విధానంతో పశువైద్య సేవలు మరింత బలోపేతమవుతాయన్నారు. ఈ విషయంలో సీఎం చంద్రనాయుడు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి అచ్చెంనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

అనంతగిరి, ఆగస్టు 12: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదాపడింది. ప్రాదేశిక సభ్యులు 12 గంటలైనా హాజరుకాకపోవడంతో సమావేశాన్ని ఎంపీడీవో నగేష్ వాయిదా వేశారు. తదుపరి సమావేశం ఎప్పుడు నిర్వహించేది త్వరలో వెల్లడిస్తామన్నారు. అలాగే ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ ఎంపీటీసీలు ప్రస్తుతం అందుబాటులో లేరు. సమావేశం వాయిదా వేయడంతో అధికారులు వెనుదిరిగారు.

186 మంది కాఫీ కార్మికులకు వైద్య సేవలు



కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పాడేరు రూరల్, ఆగస్టు 12: మినుములూరు కాఫీ కాలనీలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి 186 మంది కార్మికులకు సేవలు అందించామని డీఎంహెచ్‌వో షేక్ జమీల్ బాషా తెలిపారు. ఏపీఎఫ్‌డీసీ పరిధిలో విధులు నిర్వహించే కాఫీ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య రక్షణకు పరీక్షలు చేపట్టాలని ఆ శాఖ అధికారులు కోరిక మేరకు మినుములూరు పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎ.గోపాలకృష్ణ, వి.సాయిశ్రీ ఆధ్వర్యంలో సోమవారం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. 186 మందికి పరీక్షలు నిర్వహించగా 28 మంది జ్వర బాధితులను గుర్తించామని, వారికి మలేరియా పరీక్షలు చేయగా ఐదుగురికి పాజిటివ్ వచ్చిందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది జి.సింహాద్రి, ఏపీఎఫ్‌డీసీ డీఎం.జి.కృష్ణబాబు, రేంజర్ ఎం.సుదర్శనరాజు, ఇన్‌చార్జి రేంజర్ రామకృష్ణ, ప్రథమ శ్రేణి జుడీషియల్ కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కుమ్మరిపుట్టులో ప్రత్యేక వైద్య శిబిరం



శిబిరంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ముంచంగిపుట్టు, ఆగస్టు 12: సుజనకోట పంచాయతీలోని కుమ్మరిపుట్టు గ్రామంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న 105 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. అవసరమైన మందులను ఉచితంగా అందించారు. వ్యాధులు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఎంహెచ్‌వో రామారావు, వైద్యులు రమేష్, శిరీష, పలు సంఘాల నాయకులు కె.త్రినాథ్, ఎంఎం.శ్రీను, పి.సత్యనారాయణ, కె.నర్సయ్య, పి.రామదాసు పాల్గొన్నారు.



'మత్తు'పై విద్యార్థుల వినూత్న ప్రదర్శన

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నిషా ముక్తా భారత్ అభియాన్ (ఎన్ఎంబీఏ) పేరిట అరకులోయ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వినూత్న ప్రదర్శన చేపట్టారు. కళాశాల ఆవరణలో విద్యార్థినీ, విద్యార్థులు నేలపై కూర్చొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నినాదాలు చేశారు.

-అరకులోయ

పడకేసిన పర్యాటక ప్రాజెక్టులు

... 5వ పేజీ తరువాయి

హయాంలోనే పనులు ప్రారంభమయ్యాయి. పనులు జోరుగా జరుగుతున్న తరుణంలో సార్వత్రిక ఎన్నికలు రావడం, వైసీపీ ప్రభుత్వం కొలువు దీరడంతో ఈ ప్రాజెక్టు మూలకు చేరింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20 శాతంలోపు ఏ పనులున్న నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో పనులు నిలిచిపోయాయి. అయితే చేసిన పనులకు కాంట్రాక్టర్‌కు బిల్లు అయిపోయింది. ఇక పనులు చేసినా బిల్లులు రావని ఊహించిన కాంట్రాక్టర్ మిగిలిన పనులు చేయలేదు. దీంతో ఈట్ స్ట్రీట్, ట్రైబల్ హట్‌లు తుప్పలు, మొండిగోడలతో దర్శనమిస్తున్నాయి. ఇలా నిలిచిపోయిన ప్రాజెక్టుల ఊసే అటు పర్యాటక శాఖ అధికారులుగానీ, ఇటు వైసీపీ నాయకులు గానీ పట్టించుకోలేదు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేది. గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతో ఉపాధి కోల్పోయామని గిరిజన యువతీ,యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే రెండు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిలిచిన పర్యాటక ప్రాజెక్టులపై దృష్టి సారించాలని గిరిజన యువత కోరుతోంది.

రంపచోడవరం, చింతూరు డివిజన్లలోనే రెవెన్యూ సదస్సులు

... 5వ పేజీ తరువాయి

ఉండడంతో పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించే అవకాశం లేదన్నారు. దీంతో జిల్లాలో రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలో మాత్రమే రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని, అర్జీదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలన్నారు. అలాగే ఆయా సదస్సుల నిర్వహణకు సంబంధించిన వివిధ శాఖల అధికారుల బృందాలను సిద్ధం చేసుకోవాలని, రెవెన్యూ సదస్సులను పర్యవేక్షించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేకాధికారిగా నియమిస్తారని జేసీ అభిషేక్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మావతి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధుడు పండు పడాల్

... 5వ పేజీ తరువాయి

అనుభవించారు. బ్రిటీష్ పోలీసులకు పట్టుబడిన పడాల్‌ని విశాఖపట్నం సెషన్స్ కోర్టు 1925 మే 11న మరణశిక్ష విధించింది. తర్వాత ఈ శిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు. దీంతో రాజమండ్రి, తిరుచురాపల్లి జైళ్లలో ఆయన శిక్ష అనుభవించారు. 1926లో పడాల్‌ని అండమాన్‌లో ప్రవాస శిక్షకు పంపించారు. నాటి నుంచి దేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు అండమాన్ సెల్యూలార్ జైలులో శిక్షను అనుభవించారు.

అండమాన్‌లో స్థిర నివాసం..

జైలు నుంచి విడుదలైన పండు పడాల్ అండన్‌మాన్‌లోనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. విడుదలైన వెంటనే తహసీల్దార్ ద్వారా గొందిపాకలులోనున్న భార్య లింగాయమ్మను అండమాన్ రప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికి ఆమె నిరాకరించింది. దీంతో అండమాన్‌లో పార్వతి అనే మహిళను వివాహం చేసుకున్నాడు. వారికి ఐదుగురు కుమారులు, ఆరుగురు కుమార్తెలు. 1974 ఫిబ్రవరి 11న పండు పడాల్ అండన్‌మాన్‌లో మరణించారు. అండమాన్‌లో పండు పడాల్ కుటుంబ సభ్యులు తండ్రి స్వగ్రామం గొందిపాకలు వచ్చి స్థానిక కుటుంబ సభ్యులను కలిశారు. ఆయన పోరాట పటిమకు స్ఫూర్తిగా పడాల్ కుమారుడు శివరాజు పడాల్ 2012 ఫిబ్రవరి 29న గొందిపాకలులో పండు పడాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

సంక్షిప్తంగా..

విద్యుత్ లైన్ పనుల పరిశీలన

పాడేరు రూరల్, ఆగస్టు 12: మండలంలోని ఊబపొలం, గుడివాడ మెట్ట పీవీటీజీ గ్రామాల్లో కొత్తగా నెలకొల్పుతున్న విద్యుత్ లైన్ పనులను ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ శ్యాంబాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం జన్‌మన్ పథకంలో భాగంగా పీవీటీజీ కుటుంబ సభ్యులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో విద్యుత్ లైన్‌లు నెలకొల్పుతున్నామన్నారు. రెండు గ్రామాల్లో జరుగుతున్న లైన్ పనులను వేగవంతం చేయాలని స్థానిక విద్యుత్ శాఖాధికారులకు ఆదేశించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఏవీఎస్ఎం.అప్పారావు, డిప్యూటీ ఈఈ మల్లేశ్వరరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ స్ర్కీనింగ్ శిబిరానికి 197 మంది హాజరు

అరకులోయ, ఆగస్టు 12: సుంకరమెట్ట పీహెచ్‌సీలో సోమవారం నిర్వహించిన క్యాన్సర్ స్ర్కీనింగ్ శిబిరానికి 197 మంది హాజరయ్యారు. ఈ శిబిరంలో వైద్యులు ఉపేంద్ర, మణికంఠ, గౌతమ్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. కొన్ని రోజులుగా వైఎస్ జయమ్మ మెమోరియల్ ట్రస్టు, డిగ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ (హైదరాబాద్) పాడేరు ఐటీడీఏతో కలిసి అన్ని పీహెచ్‌సీల పరిధిలో ఉచితంగా క్యాన్సర్ స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

పని సర్దుబాటుపై ఎంఈవోకు వినతి

చింతపల్లి, ఆగస్టు 12: పని సర్దుబాటు ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాల సూచనలు పరిగణలోకి తీసుకోవాలని ఎంఈవో పనసల ప్రసాద్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా నాయకురాలు గిడ్డి వరలక్ష్మి మాట్లాడుతూ జీవో నంబరు 117, 128 ద్వారా కాకుండా 2020లో విడుదల చేసిన జీవో-53 ప్రకారం సర్దుబాటు చేయాలన్నారు. సీనియర్ ఉపాధ్యాయుల అంగీకారం తీసుకుని మండల, డివిజన్ స్థాయి పరిమితిగా సర్దుబాటు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎంఒ పోస్టులను విద్యార్థుల సంఖ్యతో ముడిపెట్టరాదన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో జీవో-60 ఆధారంగా స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు బౌడు గంగరాజు, కుడుముల వెంకట రమణ, గెమ్మెలి మోహన్‌రావు, లోచలి చిట్టినాయుడు, గెమ్మెలి కామేశ్వరరావు, ప్రశాంతి తదతరులు పాల్గొన్నారు.

జి.మాడుగులలో...

జి.మాడుగుల: పాఠశాల విద్య-పని సర్దుబాట్ల ప్రక్రయలో ఉపాధ్యాయ సంఘాల సూచనలకు పరిగణలోకి తీసుకోవాలని యూటీఎఫ్ సంఘం మండల నాయకులు ఎస్.గంగధర్‌రావు, కె.నారాయణరావు, జగన్ మోహన్‌రావు కోరారు. ఈ మేరకు ఎంఈవో బాబూరావు పడాల్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీవో-53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని, సీనియర్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని కోరారు.

డ్రగ్స్‌పై సమాచారం ఇవ్వండి..

అనంతగిరి, ఆగస్టు 12: మండలంలోని కొత్తవలస ఆశ్రమ బాలురు పాఠశాలలోని విద్యార్థులకు డ్రగ్స్‌వల్ల కలిగే అనార్థాలపై ఎస్ఐ కరక రాము, ఏఎస్ఐ రాజంనాయుడు అవగాహన కల్పించారు. జిల్లాలోని ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్టు సమాచారం ఉంటే, జిల్లా పోలీస్ శాఖ నంబర్‌కు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్‌మా విత్తనాల పంపిణీ

అనంతగిరి, ఆగస్టు 12: రాజ్‌మా విత్తనాలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో ఉమామహేశ్వరి సూచించారు. మండలంలోని భీసుపురం గ్రామంలో సోమవారం రైతులకు రాజ్‌మా విత్తనాలను పంపిణీ చేశారు. అనంతగిరి 60 క్వింటాలు, బొర్రా 60 క్వింటాలు, టోకూరు 23 క్వింటాలు, కొండిబ 40 క్వింటాలు, ఎగువశోభ 60 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టదారు పాసుపుస్తకం జెరాక్స్ ఆధార్‌కార్డు జెరాక్స్ ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్ కుమారి, ఎంపీఈవో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలు పరిశీలించిన ఎంపీడీవో

చింతపల్లి, ఆగస్టు 12: మండలంలోని చౌడుపల్లి పంచాయతీ గాడిదలమొట్ట, ధనుంజయ్‌వీధి గ్రామాల్లో ఉద్యాన పంటలను ఎంపీడీవో వీర సాయిబాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకం ద్వారా మండలంలోని 1900 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేసేందుకు రైతులకు అవసరమైన మొక్కలు పంపిణీ చేశామన్నారు. ఈ మొక్కలను రైతులు నాటుకుని సంరక్షించుకోవాలని సూచించారు. మూడేళ్ల పాటు మొక్కల సాగుకు అవసరమైన ప్రోత్సాకాలను ఉపాధి హామీ పథకం కింద అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కొక్కుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించరూ...

ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకరరావుకు వినతిపత్రం

అనంతగిరి, ఆగస్టు 12: మండలంలోని గుమ్మకోట పంచాయతీ పరిధిలోని శంకుపర్తి, గుమ్మకోట, భీమవారం గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించాలని గిరిజనులు కోరారు. ఈ మేరకు సోమవారం ఎస్టీ కమిషన్ చైర్మన్ డీవీజీ.శంకరరావును విజయనగరంలోని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. నాన్ షెడ్యూల్డ్ పంచాయతీ కావడంతో భూస్వాములు రెచ్చిపోతున్నారని, గిరిజనులకు అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శంకుపర్తి గ్రామంలో ఓ గిరిజనుడు మృతి చెందితే డెత్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని వాపోయారు. దీనిపై కమిషన్ చైర్మన్ స్పందిస్తూ గిరిజనులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లి గిరిజనులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాంగి రవీంద్ర, వెంకటేష్, సన్యాసిరావు, గిరిజనులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలపై అవగాహన సదస్సు

అరకులోయ, ఆగస్టు 12: గ్రామాల్లో పోస్టల్ సేవలను విస్తృతం చేసేందుకు అంగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అరకులోయ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ బి.ఉపేంద్ర తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ పీవో శారద ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఐటీడీఏ పీవో అభిషేక్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశ్రమోన్నత పాఠశాలలో పోస్టల్ పథకాలపై విద్యార్థులు, ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రధానంగా బీమా పథకాలను వివరిస్తూ, ఈ పథకాలలో అందరూ చేరేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.